రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 3, 2014

# మరలా మూడవ ఫ్రంటు వచ్చిందా?

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

మూడవ ఫ్రంటు తిరిగి ఉనికిలోకి వచ్చిందా? మూడవ ఫ్రంటు ఆలోచనను ఎవరు ముందుకు నెడుతున్నారు? దానివలన పరిణామాలు ఏమిటి? మూడవ ఫ్రంటు ఆలోచనను ముందుకు నెడుతున్న వారు జనతా దల్ (యు), సమాజ్వాది పార్టీలు. రెండూ గుర్తింపు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. జె.డి.(యు) బీజేపీతో చాలా కాలముగా ఉన్న సయోధ్యను తెంచుకోవడం వలన వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కనబడకుండా పోయే అవకాశాలు ఉన్నాయి. ఆ పార్టీ పూర్తిగా బీహారుకు పరిమితమైనది. దాని నాయకులు ఒక లెక్కప్రకారం ఇబ్బందులను ఎదుర్కొనేందుకు సిద్ధపడ్డారు, లాలూ ప్రసాద్ యాదవ్ జైలులో ఉంటారని, అందువలన మైనారిటీ ఓట్లు వారికి దక్కుతాయని ఆశించారు. ఆర్.జె.డి. నాయకునికి బైలు దొరకడంతో జె.డి.(యు) లెక్కలు తారుమారయ్యాయి. ఉత్తర ప్రదేశ్ లోని ఎస్.పి. యు.పి.ఎ.- 1, యు.పి.ఎ.- 2 ప్రభుత్వాలు అధికారములో కొనసాగడానికి తోడ్పడింది. అన్నీ క్లిష్ట పరిస్థితుల్లో అది యు.పి.ఎ.కి సహాయపడింది. దాని సహాయానికి బదులుగా దాని నాయకులు వారి కుటుంబ సభ్యులపై ఉన్న అవినీతి కేసులలో సి.బి.ఐ. బలహీనమైన వాదాలు ప్రవేశపెడుతూంది. అలా, సమాజ్వాది పార్టీ కాంగ్రెసేతర ప్రాతిపదికన ఒక్క నమ్మకమైన నాయకున్ని నిలబెట్టడం కూడా చాలాకష్టం. దాని రాజకీయ వ్యూహం రెండు ఓటు బ్యాంకులపై ఆధారపడి ఉన్నది – యాదవులు, ముస్లీములు. మొదటి వర్గంలో కొంత భాగం నరేంద్ర మోడీకి ఓటు వేయడానికి సిద్ధపడుతుండగా, రెండవ వర్గం మజాఫ్ఫార్ నగర్ కల్లోలాల తరువాత వారి భ్రమ తొలగింది. జె.డి.(యు), ఎస్.పి. లు రెండూ వారివారి ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పెద్ద నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. పరాజయం పాలయిన వారు విజయవంతము కాలేరు, ఎందుకంటే వారు పరాజయం పాలయ్యే కూటమిని ఏర్పరుస్తారు.

మూడవ ఫ్రంటుకు ఉండాల్సిన ప్రధాన లక్షణం అది కాంగ్రెస్ కు, బీజేపిలకు సమానమైన దూరంలో ఉండాలి. జె.డి. (యు), ఎస్.పి.లు దానిని ఎలా ఎలాసరితూగ గలరు? జె.డి. (యు) ఇప్పుడు కాంగ్రెస్ ను మెప్పించలేదు, ఎందుకంటే ఆ స్థానాన్ని ఆర్.జె.డి. కొట్టేసింది. అలాగే ఎస్.పి., యు.పి.ఎ. ను పదేండ్లు పాటు అధికారములో కొనసాగెందుకు తోడ్పడింది.

ఆ తరువాత కొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఈ ప్రాంతీయ పార్టీలు వారి ప్రత్యేక అనుచరులను కలిగి ఉన్నాయి. వారి రాష్ట్రాల్లో వారు చెప్పుకోదగిన లోక్ సభ స్థానాలను గెలువగలరు. ఈ ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ వ్యతిరేక పతాకముపై నిలబడుతారు. వాళ్ళు గతములో ఎన్.డి.ఎ. సహచరులుగా ఉండేవారు. వారి రాజకీయాలు ఎప్పటికీ కాంగ్రెస్ తో కలవలేవు. దాని వాలన వారి రాజకీయ ఉనికి దెబ్బతింటుంది. అలా కాంగ్రెస్ ఎట్టి పరిస్తితుల్లోను నమ్మకమైన రాజకీయ కూటమి వైపు నడుస్తున్నట్టు కనబడడంలేదు. ఎంతో అయితే అది ఒక చిన్న పాత్ర మాత్రమే పోషించగలుగుతుంది, పెద్ద పాత్ర మాత్రం కాదు.

మూడవ ఫ్రంటులోనె వైవిధ్యాలు ఉన్నాయి – త్రినమూల్ కాంగ్రెస్, వామ పక్షాల మధ్య; ఎస్.పి., బి.ఎస్.పి. ల మధ్య; ఎ.ఐ.ఎ.డి.ఎం.కే., డి.ఎం.కే.ల మధ్య; జె.డి.(యు), ఆర్.జె.డి.ల మధ్య. వారు రాజకీయ పరస్పర విరుద్ధం కలిగిఉంటారు, దానిని పరిష్కరించడం, మూడవ ఫ్రంటుకు అసాధ్యం. మూడవ ఫ్రంటుకు సిద్ధాంత ఐక్యత ఉండదు. దానికి పెద్ద రాజకీయ ప్రభావం కలిగిన, దాని స్థిరత్వాన్ని కల్పించే, కేంద్ర బిందువు ఉండదు.

కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. పై భ్రమ తొలగిందని స్పష్టంగా తెలుస్తున్నది. ఇప్పటి ఆర్థిక గందరగోళం నుండి బయట పడేందుకు, పొందిక, నిర్నయాత్మకత, రాజకీయ స్థిరత్వం అవసరము. మూడవ ఫ్రంటు వీటికి పూర్తి విరుద్ధముగా ఉన్నది. మూడవ ఫ్రంటును గురించి ఎంత ఎక్కువ వింటే, అంత నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలనిపిస్తుంది, ఎందుకంటే దానికి దానంతటదే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సామర్ధ్యం ఉన్నదిగనుక.

✲ ✲ ✲ ✲ ✲